# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శుక్రవారం 09 జనవరి 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 139

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

## హెచ్‌టి పత్తి విత్తనాలను అడ్డుకోండి



2లో

## అవినీతి కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు

హైకోర్టు ఇచ్చిన తీర్పు రద్దు



2లో

## టెలీమెట్రీల ఏర్పాటులో నిర్లక్ష్యం

నిధులు దారిమళ్లినా ప్రభుత్వం చోద్యం

కెఆర్ఎంబి తీరుపై మండిపడ్డ హరీష్ రావు

కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడాల్సిన ఐఖీఓః.. రాష్ట్ర ప్రభుత్వ అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని తెలంగాణకు అన్యాయం చేస్తుంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ, ఏపీ, కేంద్రంలోని బీజేపీ.. మూడు కలిసి టెలీమెట్రీల ఏర్పాటును నిర్లక్ష్యం చేస్తూ తమ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



# సామ్రాజ్యవాదుల కంటే భాజపా ప్రమాదకరం

నల్ల చట్టాల విషయంలో క్షమాపణ చెప్పే వరకు వదల్లేదని.. ఇప్పుడు ఉపాధి హామీ విషయంలోనూ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు.

ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు.ఉపాధి హామీ పథకం వల్ల వెట్టిచాకిరి ఆగిపోయిందని, గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు.

ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

పేదల పొట్టకొట్టే యత్నం చేసిన మోడీ

అధికారం ఉందని మోడీ ఇష్టారీతి నిర్ణయాలు

పంచాయితీ ఎన్నికల మాదిరే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం

కార్యకర్తలకు సిఎం రేవంత్ రెడ్డి పిలుపు



2లో



2లో

## కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు

కెసిఆర్ 229 టిఎంసిలు చాలని సంతకం పెట్టలేదా?

బేసిన్లు లేవు..భేషజాలు లేవన్నదే కెసిఆర్

జగన్‌తో కలసి ఏం మాట్లాడారో బయటపెట్టాలి

ఆనాడు మేం నిలదీస్తే విమర్శలు చేశారు

మీడియా సమావేశంలో బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు

రీ ఆర్గనైజ్ యాక్ట్ లో 6 ప్రాజెక్ట్ లు మాత్రమే ఉన్నాయి.. పునర్విభజన చట్టంలో లేని పాలమూరు ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఎలా ఇస్తారు..? అని నిలదీశారు. కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందన్నారు.. పోతిరెడ్డిపాడు విషయంలో ఆ రెండు పార్టీలు నోరు మెదపలేదు. కేసీఆర్ ప్రకటనలకు పరిమితం అయ్యారని బండి సంజయ్ అన్నారు.. కృష్ణా నది మీ జాగీరా? అణు బాంబు అయితా అన్నాడు కేసీఆర్.



2లో

## శాటిలైట్ ద్వారా టోల్ రుసుము వసూలు

# మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం




**హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఖరారు చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది. కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మున్సిపల్ ఎన్నికలపైనా చర్చించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పరిధిలో గెలుపు బాధ్యతలు తీసుకునేలా దిశానిర్దేశం చేశారు. వీటిని పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. అలాగే ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి ప్రాజెక్టులు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోందని.. ఈ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలు తిప్పికొట్టేందుకు ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అంతేకాకుండా ఈ సభల వేదిక మీద నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి తదితర పథకాలు అమలును వివరించడం ద్వారా ప్రతిపక్ష విమర్శలు తిప్పికొట్ట వచ్చనే లక్ష్యంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆ పార్టీ తీసుకుంది. అంతేకాకుండా.. ఆయా జిల్లాల్లోని స్థానిక సమస్యలతోపాటు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసే దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందంటూ ఈ సందర్భంగా ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇంకోవైపు రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగడతామంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఇందుకోసం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామంటూ ఆయన ఇప్పటికే మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారు. అలాంటి వేళ బీఆర్ఎస్ పార్టీ కంటే ముందే భారీ బహిరంగ సభలు నిర్వహించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఆ దిశగా ఆ పార్టీ అగ్రనాయకత్వం వడివడిగా అడుగులు వేస్తోంది.

మరోమారు ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు

ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్లాన్

ఫిబ్రవరి 3 నుంచి 9 వరకు సభల నిర్వహణ

సభల నిర్వహణ బాధ్యత మంత్రి పొంగులేటికి అప్పగింత



2లో

## నదీగర్భంలో రాజధాని ఎలా నిర్మిస్తారు

రాజధానికి రాజ్యాంగంలో నిర్వచనం లేదు

సిఎం, మంత్రులు ఎక్కడుంటే అదే రాజధాని

రివర్ బేసిన్‌లో భవనాలు ఎలా నిర్మిస్తారు

కనీస సౌకర్యాలు లేని చోట రాజధానిపై హడావిడి

అమరావతిపై మరోమారు జగన్ సంచలన వ్యాఖ్యలు



2లో

## ఉపాధి పేరు మార్పుపై ఆందోళనలు

ఎఐసిసి పిలుపు మేరకు రాష్ట్రంలో నిరసనలు

కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి



2లో

## మహిళా మంత్రులకు కెసిఆర్ ఆత్మీయ స్వాగతం

వేగుచుక్క

# ఉపాధి పేరు మార్పుపై ఆందోళనలు

హైదరాబాద్: ఏఐసీసీ సూచన మేరకు జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకిస్తూ నిరసనలు ఉధృతం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. సంక్రాంతి తర్వాత 20 నుంచి 30వ తేదీల్లో అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. నరేగా చట్టం గొప్పతనం వివరిస్తూ ప్రతి నియోజకవర్గానికి ఐదు వేల చొప్పున కరపత్రాలు పంపిణీ చేయాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి కరపత్రం గ్రామాలు, వాడవాడకూ చేరాలని సూచించారు. విదేశాల్లో ఉన్న వ్యక్తులు కూడా ఉపాధి హామీ పథకం గురించి ఆరా తీశారని పేర్కొన్నారు. ఈ పథకం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారని చెప్పుకొచ్చారు.జీ రామ్ జీ చట్టంతో పేదల హక్కు కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తూ డీసీసీలు గ్రామసభలు నిర్వహించి తీరాల్సిందేనని హుకుం జారీ చేశారు. జీ రామ్ జీ చట్టంపై సీఎం రేవంత్‌రెడ్డి ఆయా జిల్లాల్లో బహిరంగ సభల్లో పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. డీసీసీ పదవి బాధ్యతగలదని.. అన్ని కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించాలని మహేశ్ కుమార్ గౌడ్ దిశానిర్దేశర చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా గ్రామ సభలు ఏర్పాటు చేద్దామని సూచించారు. గురువారం గాంధీ భవన్‌లో పీసీసీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది. వందేమాతరం గీతంతో ఈ సమావేశం మొదలైంది. ఈ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీ రామ్ జీ చట్టంపై చర్చించారు. అలాగే టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం అజెండా రూపొందించారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రను నిరసిస్తూ తీర్మానం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని వెనక్కు తీసుకుని.. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా జనవరి 10వ తేదీ నుంచి ఫిబ్రవరి 25వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలను చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు.

## అవినీతి కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు
### హైకోర్టు ఇచ్చిన తీర్పు రద్దు

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో 2016-2020 మధ్య కాలంలో ప్రభుత్వ ఉద్యోగులపై నమోదైన ఆదాయానికి మించిన ఆస్తుల అవినీతి కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. అవినీతి నిరోధక చట్టం కింద నమోదైన 13 ఎఫ్ఐఆర్‌లను రద్దు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఏపీ విభజన తర్వాత విజయవాడలోని ఏసీబీ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్‌ను ప్రత్యేక పోలీస్ స్టేషన్‌గా అధికారికంగా నోట్గి÷ చేయలేదన్న టెక్నికల్ కారణంతో హైకోర్టు ఆ ఎఫ్ఐఆర్‌లను కొట్టివేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన కేసులో హైకోర్టు ఆదేశాన్ని సుప్రీంకోర్టు రద్దు చేస్తూ, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. కేసులో ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ లూథ్రా, సిద్దార్థ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. ఇలాంటి టెక్నికల్ కారణాలతో దేశవ్యాప్తంగా అనేక అవినీతి కేసులు హైకోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ఈ తీర్పు మైలురాయిగా నిలుస్తుంది.ు

# టెలీమెట్రీల ఏర్పాటులో నిర్లక్ష్యం



హైదరాబాద్:నదీ జలాల వినియోగంలో లెక్కలు తేల్చే టెలిమెట్రీల ఏర్పాటు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. కృష్ణా జలాల వినియోగ లెక్కలు తేల్చేందుకు టెలిమెట్రీల కోసం కేటాయించిన రూ.4.18 కోట్ల నిధులను కేఆర్ఎమ్‌బీ దారి మళ్లిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం చోద్యం చూడటం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగానే టెలిమెట్రీల ఏర్పాటు ప్రక్రియను ఆలస్యం చేస్తూ.. కృష్ణా జలాలను ఏపీ అక్రమ వినియోగానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్, 2016లో జరిగిన కేఆర్ఎమ్‌బీ సమావేశ నిర్ణయం ప్రకారం తొలి దశలో 18 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయగా.. రెండో దశలో 9 చోట్ల ఏర్పాటు చేయాల్సి ఉందని.. అవి ఇప్పటివరకూ అమలు చేయకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. టెలిమెట్రీ ఏర్పాటు కోసం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంటే ఏపీ ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదు?.. ఎందుకు ఏపీ మీద ఒత్తిడి చేయకుండా మౌనంగా ఉన్నట్లు? అంటూ రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడాల్సిన ఐఖీఓః.. రాష్ట్ర ప్రభుత్వ అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని తెలంగాణకు అన్యాయం చేస్తుంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ, ఏపీ, కేంద్రంలోని బీజేపీ.. మూడు కలిసి టెలీమెట్రిల ఏర్పాటును నిర్లక్ష్యం చేస్తూ తమ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెలిమెట్రీలు ఏర్పాటు చేస్తున్నామని ప్రచారం చేసుకోవడమే తప్ప రెండేళ్ల నుంచి కేంద్రం చేసిందేమీ లేదంటూ హరీశ్ రావు ఈ సందర్భంగా పెదవి విరిచారు. సబ్ జ్యూడీస్ అని సాకులు చెప్పే కేంద్రానికి సుప్రీంకోర్టులో కేసు ఉన్నప్పటికీ కేసీఆర్ 18 చోట్ల టెలిమెట్రీలు ఏర్పాటు చేసిన విషయం గుర్తు లేదా? అంటూ సూటిగా ప్రశ్నించారు. పోలవరం- నల్లమల సాగర్ విషయంలో మొద్దు నిద్ర ప్రదర్శించినట్లుగానే, టెలిమెట్రీల ఏర్పాటు విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమని వ్యాఖ్యానించారు. రూ.4.18 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులను వెంటనే రికవరి అయ్యేలా చేసి, టెలిమెట్రీల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హరీశ్ రావు డిమాండ్ చేశారు. కేవలం లేఖలు రాస్తూ కాలయాపన చేయకుండా.. నిధులు మళ్లించిన కేఆర్ఎమ్‌బీపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నామని రేవంత్ సర్కార్‌కు మాజీ మంత్రి హరీశ్ రావు కీలక సూచన చేశారు.

# నదీగర్భంలో రాజధాని ఎలా నిర్మిస్తారు



అమరావతి:రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు పెడుతున్న సమయంలో వైఎస్ జగన్ ఈ వ్యాఖ్యలలు చేయడం గమనార్హం. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలోజగన్ విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా నదీగర్భంగా రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నారని జగన్ ఆరోపించారు. దీనిని సుప్రీంకోర్టు పరిగణలోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాజధాని అనే పదమే లేదని.. సీఎం ఎక్కడ కూర్చొంటే అదే రాజధాని అంటు ఆయన పునరుద్ఘాటించారు. నదీ గర్భంలో భవన నిర్మాణాలకి అనుమతులివ్వరని.. అలాంటింది రాజధాని నిర్మాణం చేపడుతున్నారంటూ సీఎం చంద్రబాబుపై పరోక్షంగా వ్యాఖ్యానించారు. రహదారులు, నీరు, విద్యుత్ సరఫరా లేని ప్రాంతంలో రాజధాని నిర్మాణం అంటూ వైఎస్ జగన్ వ్యంగ్యంగా అన్నారు. సో కాల్డ్ క్యాపిటల్ అంటూ అమరావతిని ఆయన అభివర్ణించారు. అమరావతి రాజధానిగా ఉండడం వల్ల తమకేమీ అభ్యంతరం లేదని ఇటీవల వైసీపీ అధినేత వైఎస్ జగన్ రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తాజాగా వైఎస్ జగన్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే

రాజధాని అనే పదానికి రాజ్యాంగంలో ప్రత్యేక నిర్వచనం లేదని, భారత రాజ్యాంగంలో 'రాజధాని' అనే పదం ఎక్కడా ప్రస్తావించలేదని ఆయన స్పష్టం చేశారు. 'ప్రభుత్వం ఎక్కడి నుంచి పని చేస్తే.. అదే ఆ రాష్ట్ర రాజధాని' అని పేర్కొన్న జగన్.. శాసనసభ, మంత్రులు, అధికారులు అందరూ అక్కడి నుంచే పాలన సాగిస్తారని, పాలనా వ్యవస్థ మొత్తం అక్కడి నుంచే నడుస్తుందన్నదే రాజధాని అసలైన అర్థం అని వివరించారు.అసలు, నదీ పరివాహకంలో రాజధాని నిర్మాణం సరికాదు అన్నారు వైఎస్ జగన్.. అమరావతి ప్రాంతంలో రాజధాని నిర్మాణంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఆయన.. నదీ పరివాహక ప్రాంతంలో రాజధాని నగరం నిర్మించాలనుకోవడం సరికాదని, రివర్ బేసిన్‌లో భవనం కట్టడానికే సాధారణంగా అనుమతి ఉండదని, అలాంటి ప్రాంతంలో మొత్తం నగర నిర్మాణం చేపట్టాలనుకోవడం ప్రమాదకరమైన, అవివేకమైన నిర్ణయం అని విమర్శించారు వైఎస్ జగన్.అమరావతి భౌగోళికంగా, మౌలికంగా రాజధానికి అనువైన ప్రాంతం కాదని అన్నారు వైఎస్ జగన్.. విజయవాడ, గుంటూరు నగరాలకు దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో అమరావతి ఉందని, విద్యుత్, నీరు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు లేని ప్రాంతమని, రోడ్లు, పవర్, వాటర్ కనీస అవసరాలే లేని చోట రాజధాని నిర్మాణం ఎలా సాధ్యం..? అని ప్రశ్నించారు. ఇక, 'రివర్ బేసిన్‌లో భవనాల నిర్మాణానికే అనుమతులు ఉండవు.. అలాంటిది నగరం నిర్మిస్తామనడం సరికాదు' అంటూ జగన్ ప్రభుత్వ నిర్ణయంపై తన అభిప్రాయాన్ని మరోసారి స్పష్టంగా వెల్లడించారు. రాష్ట్ర ప్రజల సౌకర్యం, భద్రత, అభివృద్ధి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని రాజధాని నిర్ణయం ఉండాలని, పాలనా కేంద్రం ఎక్కడి నుంచి సమర్థంగా పనిచేస్తుందో అదే రాజధానిగా గుర్తించబడుతుందని పేర్కొన్నారు.

# హెచ్‌టి పత్తి విత్తనాలను అడ్డుకోండి



హైదరాబాద్: రాష్ట్రంలో అనధికారకంగా, అనుమతిలేని పత్తి విత్తనాల ప్యాకెట్ల అమ్మకాలను అరికట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. పత్తి విత్తనాల ప్యాకేట్లపై వ్యవసాయశాఖ సంచాలకులతో సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ అనుమతిలేని హెచ్‌టి పత్తి విత్తనాలను రాష్ట్రంలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పత్తి రకాన్ని అమెరికాకు చెందిన మోన్సాంటో కంపెనీ కనుగొన్నప్పటికి, ఫీల్డ్ ట్రయల్స్ లో ఫెయిల్ అవడం మరియు దీనివలన పర్యావరణానికి కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఈ పత్తి రకానికి అనుమతులు ఇవ్వలేదని మంత్రిగారు తెలిపారు. అయినప్పటికి కొందరు దళారులు తమ ప్రయోజనాల కోసం రైతులకు ఊ÷ పత్తి విత్తనాలను అనధికారకంగా రైతులకు అంటగడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 20 అధీకృత పత్తి విత్తన కంపెనీలు విత్తనోత్పత్తి చేస్తుండగా, ప్రభుత్వం సర్టి÷డ్ చేసిన మరో 40 వివిధ కంపెనీలు రాష్ట్రానికి పత్తి విత్తన ప్యాకెట్లను సరఫరా చేస్తున్నాయన్నారు. గత సంవత్సరం ఈ కంపెనీల ద్వారా సరఫరా అయిన 1.10 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లను రైతుల కొనుగోలు చేశారన్నారు. కొందరు దళారులు కేంద్ర ప్రభుత్వం బ్యాన్ చేసిన హెచ్‌టి విత్తనాలతో పాటు కల్తీ విత్తనాలను మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలోని రైతులకు అమ్ముతున్నట్టు గుర్తించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 52 లక్షల ఎకరాలలో పత్తి సాగయ్యే అవకాశం ఉందని, దీనిని ఆసరా చేసుకొని దళారులు ఊ÷ విత్తనాలు మరియు కల్తీ విత్తనాలను రాష్ట్రంలోకి తెచ్చే అవకాశం ఉన్నందున, ఈ నెల నుంచే సరిహద్దు ప్రాంతాలలో టాస్క్ ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసిన పత్తి విత్తనాల అక్రమ రవాణాలను అరికట్టే విధంగా నిఘా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా కో-మార్కెటింగ్ కు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ రకం పత్తి విత్తనాలను రైతులు కొనకుండా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కలుపును తట్టుకుంటుందని, అధిక దిగుబడి వస్తుందని పత్తి విత్తనాలను కొనవద్దని ఈ సందర్భంగా మంత్రి రైతులను కోరారు. ఈ విత్తనాలను వాడటం వలన అధికంగా కలుపు మందు వాడాల్సి వస్తుందని, దీంతో పర్యావరణానికి హాని కలగడంతోపాటు జీవ వైవిధ్యం దెబ్బతిని, ఇతర పత్తి హైబ్రిడ్ లు కూడా కలుషితం అవుతాయని వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు డా.గోపితో పాటు వ్యవసాయశాఖ అధికారులు మరియు విత్తన కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు

కరీంనగర్: కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉంటే.. 299 టీఎంసీలకే ఆయన ఎందుకు అంగీకారం తెలిపారని ప్రశ్నించారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించ లేదన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని మండిపడ్డారు.. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను పూర్తిగా వాడుకోలేదు. అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదు. అప్పటికే నిర్మాణంలో ఉన్నవాటికి అభ్యంతరం చెప్పొద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది. ఆ చట్టంలో పాలమూరు-రంగారెడ్డికి పేరే లేదు. పోతిరెడ్డిపాడు ద్వారా 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలించారు. దీన్ని గతంలో అడ్డుకోలేదు. కాంగ్రెస్, కేసీఆర్ చేసిన మోసాలు చూస్తే నాకు ఆశ్చర్యం వేసిందని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాల్లో చర్చ జరుగుతుంది.. ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామా ఆడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.ముఖ్యమంత్రి ఇరిగేషన్ విషయంలో అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్దాలు మాట్లాడారన్నారు. మేము నదీజలాలపై కొట్లాడినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఫీల్డ్ లో లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అండగా ఉందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ తామే ప్రారంభించామని కాంగ్రెస్ అంటోంది.. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పాలమూరు రంగారెడ్డి పేరు ఎందుకు లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇది మరణశాసనం. వాళ్లే జాతీయ హోదా ఇవ్వలేదు అని లొల్లి చేస్తున్నారన్నారు. రీ ఆర్గనైజ్ యాక్ట్ లో 6 ప్రాజెక్ట్ లు మాత్రమే ఉన్నాయి.. పునర్విభజన చట్టంలో లేని పాలమూరు ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఎలా ఇస్తారు..? అని నిలదీశారు. కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందన్నారు.. పోతిరెడ్డిపాడు విషయంలో ఆ రెండు పార్టీలు నోరు మెదపలేదు. కేసీఆర్ ప్రకటనలకు పరిమితం అయ్యారని బండి సంజయ్ అన్నారు.. కృష్ణా నది మీ జాగీరా? అణు బాంబు అయితా అన్నాడు కేసీఆర్.. అణుబాంబు కాదు తోక పటాక్ కూడా కాలేదు. ఉమాభారతి సమక్షంలో జరిగిన మీటింగ్ లో 299 టిఎంసిలు కృష్ణా నదిలో వాటా చాలు అన్నారు. దానికి కేసీఆర్ వద్ద సమాచారం లేదు. తెలంగాణకు కృష్ణా జలాల్లో అన్యాయం చేసింది కేసీఆర్? ఈ విషయాన్ని నేనే బయట పెట్టాను.. వెంటనే నేను అన్నది తప్పు అన్నారు కేసీఆర్. ఆంధ్ర వాళ్ళతో కమిట్ అయ్యి.. ఇక్కడ ఉల్టా డైలాగులు కొట్టారు. కాళేశ్వరం అని రూ. లక్ష కోట్లు మింగి కూలేశ్వరం కట్టారు. రెండవ దఫాలో కృష్ణా మీద కన్నేసి.. పాలమూరు రంగారెడ్డి కి సిద్ధమయ్యారు. రూ. 80వేల కోట్ల అంచనాతో మొదలు పెట్టి రూ. 20 వేల కోట్లు ఖర్చు చేశారు.

ఇరవై ఏడువేల కోట్లు పెడితే చుక్క నీరు రాలేదు. లిఫ్టులు రిజర్వాయర్ల కోసం రూ. 80 వేల కోట్లు అని..

ఓ అంచనా లేకుండా రూ. లక్ష 50వేల కోట్లు ఖర్చు అయి ఉంటాయి అన్నారు. కృష్ణా జలాల విషయంలో 2016, 2020 లో రెండుసార్లు అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ జరిగింది. మొదటిసారి మిస్టేక్ అనుకుందాం? రెండోసారి మీటింగ్ 2020 లో జరిగింది?.అప్పుడైనా సరిదిద్దుకోవాలి కదా.. ఆ మీటింగ్ లో కూడా 299 టీఎంసీలకే ఒప్పుకున్నారు.. జగన్ ప్రగతి భవన్ కి వచ్చారు.

. ఇద్దరూ కలిసిన విషయం ఫార్మాలిటీ అన్నారు.. ఆనాడు నేను ప్రశ్నిస్తే నన్ను విమర్శించారు. వెంటనే బేసిన్లు లేవు భేషజాలు లేవు అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల జరుగుతుంటే ఆపలేదు. రోజా ఇంటికి పోయి రొయ్యల కూర చేపల పులుసు తిని వచ్చారు. రాయలసీమను రత్నాల సీమ చేస్తా అని చెప్పి.. పెద్దన్న పాత్ర పోషిస్తా అన్నారు. కవిత కూడా ఆ రోజు పట్టుబట్టలు పెట్టారు.

ఆరోజు జరిగిన సమావేశంలో ఏమి జరిగిందో కవిత బయటపెట్టాలని బండి డిమాండ్ చేశారు. బీజేపీ అండ ఉంది. కవిత దావత్ వద్దన్నదని నాకు సమాచారం ఉంది. ఇప్పుడు చెప్పాలి? రోజా ఇంట్లో నాన్ వెజ్ తిని తిరుమల యాత్ర రద్దు చేసుకున్నారు. రాయలసీమ ఎత్తిపోతల విషయంలో అన్యాయాన్ని నిరసిస్తూ మేము ఇళ్లపై నల్లజెండాలు ఎగరవేశాం.. అని సంజయ్ వెల్లడించారు.

# సామ్రాజ్యవాదుల కంటే భాజపా ప్రమాదకరం



హైదరాబాద్: పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం అని అన్నారు. మెజారిటీ ఉందని చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయమిదని అన్నారు. ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది.2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని భాజపా నేతలు ప్రచారం చేశారు. అన్ని సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్నే మార్చేసేవారు. తద్వారా పేదల హక్కులను కాలరాయాలని చూశారు. కార్పొరేట్లకు దేశాన్ని అప్పగించే ప్రయత్నం చేశారు. ప్రజలను కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో భాజపా 240 సీట్ల వద్ద ఆగిపోయింది. దీంతో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడింది. ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు.ఉపాధి హామీ పథకం వల్ల వెట్టిచాకిరి ఆగిపోయిందని, గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉందని.. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. ఉపాధి హామీని రద్దు చేస్తే మళ్లీ వలసలు ప్రారంభ మవుతాయని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకు, అదానీ-అంబానీలకు ప్రజలను కూలీలుగా మార్చేందుకు ఉపాధి హామీని రద్దు చేస్తున్నారని విమర్శించారు. వికసిత్ భారత్ కాదు.. సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నల్ల చట్టాల విషయంలో క్షమాపణ చెప్పే వరకు వదల్లేదని.. ఇప్పుడు ఉపాధి హామీ విషయంలోనూ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు.

ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తల పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. కార్యకర్తల కష్టం, త్యాగాలతోనే అధికారంలో ఉన్నామని.. వచ్చిన పదవులన్నీ కార్యకర్తలు ఇచ్చినవేనని చెప్పారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో 66 శాతంపైగా కాంగ్రెస్ గెలిచిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ గెలవాలని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడినవాడు ఎప్పుడూ నష్టపోడని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులంతా కష్టపడి పైకొచ్చినవారేనని, పార్టీ అవకాశం ఇస్తే తనతోపాటు ఎవరికైనా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు.

# శాటిలైట్ ద్వారా టోల్ రుసుము వసూలు




చౌటుప్పల్ సంక్రాంతి పండగకు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై టోల్ ప్లాజాల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరుతాయి. ఫాస్టాగ్ విధానం అమలులోకి వచ్చాక వాహనదారులకు ఇబ్బందులు కొంతమేర తప్పాయి. ఆ కొద్దిసేపూ ప్లాజాల వద్ద వాహనాలు ఆగకుండా నేరుగా వెళ్లేందుకు నేషనల్ హైవే అథరిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఏఐ) సన్నాహాలు చేస్తోంది. టోల్ రుసుమును శాటిలైట్ ద్వారా ఆటోమేటిక్‌గా వసూలు చేసేందుకు సంబంధించిన ట్రయల్ రన్‌ను యాదాద్రి జిల్లా పంతంగి టోల్ ప్లాజా వద్ద గురువారం సాయంత్రం నిర్వహించారు. పంతంగి టోల్‌ప్లాజా వద్ద మొత్తం 16 టోల్‌బూత్‌లు ఉన్నాయి. విజయవాడ మార్గంలో ఎనిమిది టోల్‌బూత్‌లను తెరిచారు. ఒక్కో బూత్‌లో అరగంట పాటు ట్రయల్ రన్ చేశారు. వాహనాల నంబరును కెమెరా గుర్తించిందా... సెన్సర్ ద్వారా టోల్ వసూలైందా లేదా ఏమైనా వాహనాలు టోల్ చెల్లించకుండా నేరుగా వెళ్లాయా అని పరిశీలించారు. అప్పుడప్పుడు ఒక్కో వాహనం నుంచి టోల్ వసూలు కావడం లేదని గుర్తించారు.

ఇలాంటి లోపాలను సరిదిద్దే యత్నంలో ఎన్‌హెచ్ఏఐ, టోల్‌ప్లాజా అధికారులు ఉన్నారు. రద్దీ ఎక్కువగా ఉంటే విజయవాడ మార్గంలో మరో రెండు టోల్ బూత్‌లను కూడా తెరవనున్నారు. ఈ బూత్‌లలో హ్యాండ్ గన్ (చేతి యంత్రం) ద్వారా ఫాస్టాగ్‌లను స్కాన్ చేసి టోల్ రుసుము వసూలు చేస్తారు. ఈ ప్రక్రియను కూడా ట్రయల్ రన్‌లో భాగంగా పరిశీలించారు. హైదరాబాద్-విజయవాడ హైవేపై ఒక్క పంతంగి టోల్ ప్లాజా వద్దే ఈ విధానం అమలు చేయనున్నారు. వాహనం ఫాస్టాగ్‌ను సెన్సర్ మూడు సెకన్లలోనే స్కాన్ చేస్తుంది. ఎలాంటి ఆటంకం లేకపోతే బూత్ నుంచి నిమిషానికి 20 వాహనాలు వెళ్లడానికి అవకాశం ఉంది.

వేగుచుక్క

# భద్రత నియమాలను ప్రతీ ఒక్కరు పాటించాలి.

**హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.**

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,**

**జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి:**






జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డిలో రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ తమ పాఠశాలల నుంచి ర్యాలీగా బయలుదేరి నిజాంసాగర్ చౌరస్తా వద్ద చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర రహదారి భద్రత ప్రాముఖ్యతపై ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకుని తల్లిదండ్రులు, సమాజానికి కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని కోరారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు తగ్గినట్లు తెలిపారు. ఈసంఖ్య మరింత తగ్గేలా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, వాహనదారు లతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.

ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్‌తో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తేనే ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టినట్లవుతుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి, విద్యార్థులు, రవాణా శాఖ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల ధర్నా.

- 3వ వేతన సవరణను వెంటనే అమలు చేయాలని డిమాండ్.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, జాతీయ కమిటీ పిలుపు మేరకు గురువారం బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఆల్ యూనియన్స్, అసోసియేషన్స్ ఆఫ్ బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో ఈ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఈవిల్ నారాయణ, సాయిలు తదితరులు మాట్లాడారు. బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు 3వ వేతన సవరణ ను వెంటనే అమలు చేయాలని, తమిళనాడు, చెన్నై సర్కిల్స్ లో అక్రమంగా బదిలీలు చేసిన అసోసియేషన్ నాయకుల బదిలీలను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, యూనియన్ నాయకుల పట్ల కక్ష పూరిత వేధింపులకు పాల్పడుచతున్న జనరల్ మేనేజర్ ను, తమిళనాడు సర్కిల్ సిజిఎంలను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ నాయకులు సాయన్న, ఆశంశెట్టి, ఎగ్జిక్యూటివ్ నాయకులు సందీప్ రాటి, రాజేందర్, రాజేశ్వర్, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ నాయకులు రమేష్, ఉద్యోగులు, అధికారులు, పెన్షనర్స్ పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే "ఉజ్వల సమాజ నిర్మాణం".

- ఎంపీడీఓ మనోహర్ రెడ్డి.

**వేగుచుక్క న్యూస్, సిరికొండ:**



దేశ అభివృద్ధిలో మహిళా సాధికారత కీలకపాత్ర పోషిస్తుందని, జనాభాలో సగభాగం ఉండే స్త్రీలు అన్ని రంగాల్లో రాణిస్తూ, కుటుంబం నుంచి ప్రభుత్వం వరకు అంతటా క్రియాశీలక భాగస్వాములుగా మారినప్పుడే స్థిరమైన, సుసంపన్నమైన సమాజం ఆవిర్భవిస్తుందని మహిళా సాధికారత ఉజ్వల సమాజ నిర్మాణానికి మణిహారమని సిరికొండ మండల అభివృద్ధి అధికారి కె. ఆర్. మనోహర్ రెడ్డి అన్నారు. సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయిని, సామాజిక శాస్త్ర వేత్త మాత సావిత్రిబాయి పూలె 195వ జయంతిని పురస్కరించుకొని సత్యశోధక్ ఉత్తమ మహిళా ఉద్యోగిని అవార్డుకు ఎంపికైనా సిరికొండ మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్(ఎ. పి. యం.) యం. సువర్ణ మరియు చిన్న వాల్గోట్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ. శరణ్య లకు గురువారం సత్యశోధక్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీడీఓ మనోహర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య తో కలిసి సత్కరించారు. తదనంతరం మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, సామాజిక రుగ్మతలను రూపుమాపుటకు, విద్య, సమాజ అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరావు పూలె, సావిత్రి బాయి పూలె దంపతుల త్యాగం మరువలేనిదన్నారు. మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోని వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలన్నారు. ఉద్యోగుల తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని, నిబద్ధతతో చేసిన పనికి సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్, గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె. సాల్మన్, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు యం. బాలయ్య, సత్యశోధక్ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పిడిఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జన్నారపు రాజేశ్వర్.

**వేగుచుక్క న్యూస్:**



పిడిఎస్ యూ 23వ రాష్ట్ర మహాసభలు వరంగల్ పట్టణంలో జనవరి 5, 6 ,7 తేదీలలో నిర్వహించగా, మొదటి రోజు వేల మంది విద్యార్థులతో ర్యాలీ బహిరంగ సభ, రెండు రోజుల పాటు ప్రతినిధుల సభలు నిర్వహించారు. మహాసభలలో నిజామాబాద్ జిల్లా విద్యార్థి ఉద్యమ ప్రాధాన్యతను గుర్తించి మరియు తెలంగాణ యూనివర్సిటీలో విద్యార్థి ఉద్యమం, హరిచరణ్ మార్వాడి కాలేజ్ భూములపై పోరాటం, స్థానిక సమస్యలు మరియు సంక్షమా హాస్టల్స్ ,జి జి కాలేజ్ సమస్యలు ఇంజనీరింగ్ కళాశాల కోసం చేసిన ఉద్యమాలలో జన్నారపు రాజేశ్వర్ పాత్ర కీలకంగా ఉంది కాబట్టి మహాసభ ఏకగ్రీవంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జన్నారపు రాజేశ్వర్ ను ఎన్నుకోవడం జరిగిందనీ పిడిఎస్ యూ నగర ప్రధాన కార్యదర్శి సాయి కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ, జిల్లాలో విద్యా వ్యతిరేక విధానాలపై, విద్యారంగ సమస్యలపై విద్యార్థి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుక పోతానని, స్థానిక సమస్యలపై నిరంతరం పోరాడుతననీ తెలిపారు.

# ప్రభుత్వ కళాశాలలో మంచి ఫలితాలకు కృషి.

- ఇంటర్మీడియట్ ప్రత్యేక అధికారి ఒడ్డెన్న.

**వేగుచుక్క న్యూస్, తాడ్వాయి (కామారెడ్డి):**



ప్రభుత్వ కళాశాలల్లోఈ విద్యా సంవత్సరం మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలనీ ఇంటర్మీడియట్ ప్రత్యేక అధికారి, హైదరాబాద్ డీఐఈఓ ఒడ్డెన్న సూచించారు. గురువారం తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. ఇక్కడ జరుగుతున్న ప్రీ ఫైనల్ పరీక్షల నిర్వహణ ను పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం కోసం గ్రామాలలో అడ్వాన్స్ క్యాంపెనింగ్ గురించి అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ సంవత్సరం వెనుకబడిన విద్యార్థుల పట్ల మరింత ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారు ఎలాగైనా వార్షిక పరీక్షలలో పాస్ అయ్యే విధంగా మీ వంతు ప్రయత్నం చేయాలని సూచించారు. అధ్యాపకుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మునుముందు కూడా ఇదేవిధంగా చిత్తశుద్ధిగా విధులు నిర్వహించి ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య పెంచే విధంగా ప్రణాళిక రూపొందించుకొని ముందుకు సాగాలని ఆయన చెప్పారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు ప్రత్యేక అధికారి ఒడ్డెన్న, జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, సీనియర్ అధ్యాపకులు సంతోష్, శ్రీనివాస్, సతీష్, మల్లేశం, శ్రీకాంత్, సరస్వతి, మనీషా, శ్రీకాంత్, హారిక, సిబ్బంది సొటేరియా నర్సయ్య, లక్ష్మ, శ్రీను పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఆర్ కళాశాల డిగ్రీ ఫలితాలు విడుదల.

- పాల్గొన్న టీయూ వైస్ ఛాన్సర్ టి. యాదగిరి రావు.



**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి:**

తెలంగాణ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలైన ఎస్ఎస్ఆర్ (స్వయం ప్రతిపత్తి) కళాశాల డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలను తెలంగాణ వర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య టి.యాదగిరిరావు మరియు రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి చేతుల మీదుగా ఈ ఫలితాలను వైస్ ఛాన్సర్ చాంబర్లో గురువారం విడుదల చేశారు. డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలు శాతం 40%59 రాగా అందులో బాలికల శాతం 57.14 శాతం ఉండగా, బాలురులకు శాతం 30.27 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాలపై తెలంగాణ వర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య టీ.యాదగిరిరావు మాట్లాడుతూ, ఎస్ఎస్ఆర్ కళాశాల విద్యపై విద్యార్థులపై శ్రద్ధను అభినందించారు. విద్యార్థులు ఇలానే మెరుగైన ఫలితాలను సాధించాలని ఎస్-ఎస్ఆర్ సిబ్బందికి సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి మాట్లాడుతూ, ఎస్ ఎస్ ఆర్ కళాశాల సిబ్బంది విద్యార్థులపై చూయించే క్రమశిక్షణను ఇలానే చూయిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును ఉన్నత స్థాయికి తీసుకువెళ్లే దిశగా ఉండాలని తెలియజేశారు. ఈ డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల కార్యక్రమంలో ఎస్ఎస్ ఆర్ కళాశాల అధినేత డా" మారయ్య గౌడ్, తెలంగాణ వర్సిటీ ఆడిట్ సెల్ డైరెక్టర్ గంట చంద్రశేఖర్, పరీక్షల నియంత్రణ అధికారి కే. సంపత్ కుమార్, యుజిసి డైరెక్టర్ ఆంజనేయులు, అడిషనల్ కంట్రోలర్స్ శాంతాబాయి, సంపత్, మరియు ఎస్ఎస్ఆర్ కళాశాల సిబ్బంది కరస్పాండెంట్ డా. ఎన్. హరిత గౌడ్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జి. శ్యాం కుమార్, అడిషనల్ కంట్రోలర్ ఎం.డి. యూసుఫ్ సలీం, ఎస్. ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ ఎమ్మెల్యే నివాసం.. "అయ్యప్ప నామస్మరణ".


- అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**









జిల్లా కేంద్రంలోని మిర్చి కాంపౌండ్ కిసాన్ వేర్ హౌస్ లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా దంపతులతో సహా వారి కుటుంబ సభ్యులు, ఆయన తనయుడు ధన్ పాల్ ప్రణయ్ స్వామి నిర్వహించిన పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా గురువారం జరిగింది. శ్రీ అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులతో "పడిపూజ మహోత్సవాన్ని" బ్రహ్మశ్రీ బల్యపల్లి సుబ్బారావు గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాస్తు పూజ, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి మరియు అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్ట, పడిపూజ, అయ్యప్ప స్వామికి అభిషేకం, మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించారు. పడిపూజ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, సతీమణి శ్రీమతి ధన్ పాల్ మణిమాలతో పాటు సకుటుంబ సపరివార సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. పడిపూజ సందర్భంగా అయ్యప్ప స్వాములకు, భక్తుల కోసం ఎమ్మెల్యే ప్రత్యేకంగా బిక్షను ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా బల్యపల్లి సుబ్బారావు గురు స్వామి మాట్లాడుతూ, "అయ్యప్ప స్వామి ఆశీస్సులతో హిందూ ధర్మ పరిరక్షణ కోసం పాటు పడే నాయకులు దొరకడం మన అదృష్టమన్నారు. భక్తుల కోసం ఇంత అద్భుతంగా కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యేకి, హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఆయన బాటలో వారి తనయులు ఆధ్యాత్మిక బాటలో నడవడం గొప్ప విషయం అని, ఎమ్మెల్యే తనయుడు ధన్ పాల్ ప్రణయ్ స్వామి అయ్యప్ప మాలధారణ వేసి ఇంత గొప్పగా ఓ పండగ వాతావరణంలో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ,

భారతీయ హైందవ సంస్కృతిలో కుటుంబ వ్యవస్థకు ఉన్న విలువ అపారమని, ముఖ్యంగా సంస్కారం, సేవ, పరస్పర గౌరవం, ప్రేమ ఇవన్నీ మన కుటుంబాన్ని నిలబెట్టే వేర్లలాంటివన్నారు. ఈ విలువలన్నింటినీ కాపాడుతూ మన సనాతన ధర్మం వేల ఏళ్లుగా నడుస్తుందనీ, ప్రపంచం మారినా, యుగాలు మారినా, మన కుటుంబ వ్యవస్థ మాత్రం ధర్మాధారంగా వెలుగుతూ వస్తోందన్నారు. అయ్యప్ప స్వామి భక్తి కూడా అంతే పవిత్రం అని అన్నారు. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు 41 రోజుల దీక్షలోకి ప్రవేశిస్తారన్నారు. ఈ మాలధారణ అంటే కేవలం ఆచారం కాదని, ఇది మనస్సును శుద్ధి చేసే సాధన, శరీరాన్ని నియంత్రించే నియమం అని అన్నారు. ఆత్మను ఉన్నత స్థితికి చేర్చే మార్గం అని అన్నారు. ఈ 41 రోజులు భక్తులు పాటించే అహింస, సత్యం, సాధన ఇవన్నీ మన సనాతన ధర్మం నేర్పిన విలువలే అని, ఒకరి పై మరొకరికి గౌరవం, సమానత్వం, అన్నదమ్ముల బంధం ఇవే అయ్యప్ప స్వామి భక్తి అని తెలిపారు.

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, కుటుంబాల్లో ఆనందం, ప్రతి ఇంట్లో సంపూర్ణ ఆరోగ్యం, సంపద, శాంతి ప్రసాదించాలని స్వామి వారిని భక్తి శ్రద్ధతో పూజించారు.

# ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.

- డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడం పట్ల ఆగ్రహం.

**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్:**



పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అవుట్ పేషంట్, ఇన్ పేషంట్ విభాగాలను, ఆపరేషన్ థియేటర్, శస్త్ర చికిత్స వార్డు, రిసెప్షన్ సెంటర్ తదితర వాటిని సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది హాజరు గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే ఎలా అని సిబ్బందిని నిలదీశారు. ఈ తరహా నిర్లక్ష్యన్ని ఎంతమాత్రం ఉపేక్షంచబోమని, వైద్యులు, సిబ్బంది అందరూ విధుల్లో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ ఉన్నారు.

వేగుచుక్క

# అందుకే వదులుకున్నా



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చిత్రంలో నటించే అవకాశం రావడం ఏ హీరోయిన్ కైనా అదృష్టమే. అటువంటి గోల్డెన్ ఛాన్స్ దక్కించుకొని కూడా, కొన్ని అనివార్య కారణాలతో ఆ సినిమా నుంచి తప్పుకుంది అందాల భామ సాక్ష వైద్య.

పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఇందులో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. రాశీ ఖన్నా పాత్ర కోసం మొదట సాక్ష వైద్యను ఎంపిక చేశారు. దానికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చింది. కొన్ని రోజులు షూటింగ్ కూడా చేసింది. ఏమైందో ఏమో తెలియదు కానీ సడన్ గా ఆమె స్థానంలోకి రాశీ వచ్చి చేరింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సాక్ష.. పవన్ కళ్యాణ్ సినిమా నుంచి తప్పుకోడానికి గల కారణాలను వివరించింది. 'ఉస్తాద్ భగత్ సింగ్'లో పవన్ కళ్యాణ్ పక్కన నటించే ఛాన్స్ వచ్చినపుడు తాను ఎంతో సంతోషించానని, వారం రోజులు చిత్రీకరణలో కూడా పాల్గొన్నట్లు సాక్ష వైద్య తెలిపింది. అయితే తన ఫ్యామిలీ అత్యవసర పరిస్థితి కారణంగా తాను వేరే ఊరు వెళ్లాల్సి వచ్చిందని, అదే సమయంలో చిత్ర యూనిట్ నుంచి ఫోన్ వచ్చిందని, నెక్స్టడే షూటింగ్‌లో పాల్గొనాలని చెప్పారని, కానీ తిరిగి వెళ్లలేని పరిస్థితుల్లో డేట్లు సర్దుబాటుచేయలేక ఆ ప్రాజెక్ట్ వదులుకున్నానని సాక్ష చెప్పింది. భవిష్యత్తులో మళ్లీ ఎప్పుడైనా పవన్‌తో కలిసి నటించే అవకాశం వస్తే వదులుకోనని, అలాంటి ఛాన్స్ కోసం ఎదురు చూస్తున్నానని చెప్పుకొచ్చింది. సాక్ష వైద్య ప్రస్తుతం శర్వానంద్ సరసన 'నారీ నారీ నడుమ మురారి' సినిమాలో ఒక హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 14న రిలీజ్ కానుంది. ఇందులో నిత్య అనే క్యారెక్టర్ లో నటించానని, తను నిజాయితీగా ఇన్నోసెంట్ గా కనిపించే అమ్మాయి పాత్రలో కనిపిస్తానని తెలిపింది. శర్వాతో కలిసి పనిచేయడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని, ఆయన కామెడీ టైమింగ్ అద్భుతమని, అతడితో కలిసి పనిచేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్ అని సాక్ష పేర్కొంది.

# 100% వినోదం



రవితేజ, డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ నాయకానాయికలుగా తెరకెక్కిన చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ సినిమా ఈనెల 13న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో హీరో రవితేజ మాట్లాడుతూ,' 'ఈసారి పండక్కి సరదా సరదాగా గోల చేద్దాం. ఇదొక్కటే కాదు.. వస్తున్న అన్ని సినిమాలు ఫుల్ ఎంటర్టైమెంట్. ఈసారి ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ సంక్రాంతి అవుతుందని నా ప్రగాఢ నమ్మకం' అని తెలిపారు. 'ఇది అద్భుతమైన జర్నీ. పాటలు, టీజర్‌కి సూపర్ రెస్పాన్స్ ఇచ్చారు. సినిమా అద్భుతంగా ఉంటుంది. ఈనెల 13న సినిమా రిలీజ్ అవుతుంది. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ చూడాలని కోరుకుంటున్నాను' అని ఆషిక రంగనాథ్ చెప్పారు.


డింపుల్ హయాతి మాట్లాడుతూ,' రవితేజతో ఇది నాకు రెండో సినిమా. ఇది నా మొదటి సంక్రాంతి సినిమా. అందరూ థియేటర్స్‌లో సినిమా చూడాలని ఆశిస్తున్నాను' అని తెలిపారు. 'ఇది అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఫన్ ఫిల్మ్. ఖచ్చితంగా అందరూ ఎంజాయ్ చేస్తారు. సంక్రాంతికి రిలీజ్ అవుతున్న అన్ని సినిమాలు సూపర్ హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని డైరెక్టర్ కిషోర్ తిరుమల చెప్పారు. నిర్మాత సుధాకర్ చెరుకూరి మాట్లాడుతూ,'మంచి ఎంటర్టైన్మెంట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం. ఈ సంక్రాంతికి మా సినిమా సరదా సందడిని తెస్తుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు.

# బాబా సెహగల్ సాంగ్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ ' మన శంకర వరప్రసాద్ గారు '. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ కీలక పాత్ర పోషించారు. నయనతార హీరోయిన్‌గా నటించగా.. క్యాథరిన్ కీలక పాత్ర పోషించింది. ఇప్పటికే సెన్సార్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం.. జనవరి 12న థియేటర్లలో రిలీజ్ కానుంది. ప్రచారంలో తాజాగా 'హుక్ స్టెప్పు అనే సాంగ్ లాంచ్ చేశారు.

'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాకి భీమ్స్ సిసిరీలియో సంగీతం సమకూర్చిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకూ ఈ మూవీ వచ్చిన పాటలన్నీ చార్ట్ బస్టర్‌గా నిలిచాయి. ఈ క్రమంలో





ప్రీరిలీజ్ ఈవెంట్ లో రిలీజ్ చేసిన 'హుక్ స్టెప్పు సాంగ్ మెగా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. భీమ్స్ కంపోజ్ చేసిన ఈ డ్యాన్స్ నంబర్ కి చిరంజీవి తన హుక్ స్టెప్పులతో అదరగొట్టారు. వింటేజ్ మెగాస్టార్ ని గుర్తు చేశారు.

'హుక్ స్టెప్పు పాటని సింగర్ బాబా సెహగల్ పాడారు. 1995లో వచ్చిన 'రిక్షవోడు' సినిమాలో 'రూప్ తేరా మస్తానా' అనే సాంగ్ పాడిన బాబా.. దాదాపు 30 ఏళ్ల తర్వాత చిరంజీవి కోసం పాట పాడారు. తన ఎనర్జిటిక్ వాయిస్ తో అలరించారు. రామజోగయ్య శాస్త్రి ఈ పాటకి లిరిక్స్ రాశారు. ఆటా సందీప్, జ్యోతి రాజ్ దంపతులు ఈ పాటకి డ్యాన్స్ కొరియోగ్రఫీ చేశారు.



# యాక్టింగ్ పీక్స్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ది రాజాసాబ్ సినిమాతో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయ్యారు. మారుతి డైరెక్ట్ చేసిన ఈ చిత్రం జనవరి 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఇది ప్రభాస్ కెరీర్ లోనే ఫస్ట్ హారర్ కామెడీ మూవీ. దానికి ఫాంటసీ కూడా యాడ్ చేశామని దర్శకుడు చెబుతున్నారు. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమాపై అభిమానుల్లో ఓ రేంజ్ లో అంచనాలు నెలకొన్నాయి. మరికొన్ని గంటల్లో ఈ చిత్రం రిలీజ్ అవుతుండగా.. తాజాగా సోషల్ మీడియాలో సినిమాకి సంబంధించిన ఓ ఆడియో క్లిప్ వైరల్ అవుతోంది. 'ది రాజాసాబ్ చిత్రాన్ని తెలుగుతో పాటుగా తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. ఇవాళ జనవరి 8 రాత్రి ప్రీమియర్ షోలు పడబోతున్నాయి. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ప్రీమియర్లకు పర్మిషన్ వచ్చింది. అదనపు రేట్లు కూడా వచ్చాయి. తెలంగాణ గవర్నమెంట్ నుంచి టికెట్ రేట్ల పెంపుపై ఈరోజు జీవో వచ్చే అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున ప్రీమియర్ షోలు ప్రదర్శించడానికి ప్లాన్ చేస్తున్నారు. 'ది రాజాసాబ్ చూసిన డిస్ట్రిబ్యూటర్ ఓ అభిమానితో ఫోన్ లో సినిమా విశేషాలు పంచుకున్న ఆడియో రికార్డ్ ఇది. ఇందులో ఆ డిస్ట్రిబ్యూటర్ మాట్లాడుతూ.. ప్రభాస్ ఫ్యాన్స్ విపరీతంగా ఎంజాయ్ చేస్తారని, మళ్లీ మళ్లీ చూస్తారని అన్నాడు. చిరంజీవి నటించిన 'దొంగ మొగుడు' సినిమా తరహాలో ఓ ఐదారు కామెడీ ఎపిసోడ్స్ పడ్డాయని పేర్కొన్నాడు. ప్రభాస్ స్క్రీన్ పై చాలా అందంగా కనిపించాడని, కూల్ గా చాలా బాగా యాక్టింగ్ చేశాడని చెప్పాడు. 24 సినిమాల్లో చేసిన యాక్టింగ్.. ఈ ఒక్క సినిమాలో చేస్తే ఎలా ఉంటుందో ఊహించుకోమని చెబుతున్నాడు. సెకండాఫ్ లో లాస్ట్ 30 నిమిషాలు అదిరిపోయిందని, ప్రభాస్ ఇరగదీశాడని, హాస్పిటల్ సీన్ లో యాక్టింగ్ పీక్స్ అని చెప్పాడు.


# నిరాశలో విజయ్ ఫ్యాన్స్



కోలీవుడ్ స్టార్ విజయ్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'జన నాయగన్'. హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ థ్రిల్లర్ ను సంక్రాంతి కానుకగా జనవరి 9న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. అయితే సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో విడుదలపై సందిగ్ధత నెలకొంది. మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సినిమా విడుదల వాయిదా పడింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అధికారికంగా ప్రకటించింది. కొన్ని అనివార్య కారణాలతో సినిమాని పోస్ట్ పోన్ చేస్తున్నామని, త్వరలోనే కొత్త విడుదల తేదీని వెల్లడిస్తామని పేర్కొంది.

"మా శ్రేయోభిలాషులకు, ప్రేక్షకులకు ఈ వార్తను తెలియజేయడానికి మేము చాలా విచారిస్తున్నాము. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జన నాయకన్ణ సినిమా జనవరి 9న విడుదల కావాల్సి ఉంది. అయితే మా నియంత్రణలో లేని కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ సినిమా విడుదల వాయిదా పడింది. ఈ సినిమాపై మీకున్న అంచనాలు, ఉత్సాహం, భావోద్వేగాలను మేము పూర్తిగా అర్థం చేసుకోగలము. ఈ నిర్ణయం తీసుకోవడం మాకు కూడా చాలా కష్టమైన విషయమే. కొత్త విడుదల తేదీని వీలైనంత త్వరలో ప్రకటిస్తాము. అప్పటి వరకు, ప్రేక్షకులు, అభిమానులు ఓపికతో ఉండి మాపై మీ ప్రేమాభిమానాలను ఇలాగే కొనసాగించాలని వినయపూర్వకంగా కోరుకుంటున్నాము. మీ అచంచలమైన మద్దతే మా జన నాయగన్ టీమ్‌కు అతిపెద్ద బలం. అది మాకు ఎంతో విలువైనది" అని కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ ప్రకటనలో పేర్కొంది.

# రాజు గారి కోసం...



నవీన్ పొలిశెట్టి హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'అనగనగా ఒక రాజు'. ఇది ఔట్ అండ్ ఔట్ కామెడీ ఎంటర్‌టైనర్. ఇందులో మీనాక్ష చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ప్రచారంలో భాగంగా ట్రైలర్ రిలీజ్ చేయడానికి మేకర్స్ రెడీ అయ్యారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఓ ఇంట్రెస్టింగ్ విషయాన్ని వెల్లడించింది.

'అనగనగా ఒక రాజు' సినిమా ట్రైలర్ గురువారం జనవరి 8న ఉదయం 10 గంటలకు రిలీజ్ కానుంది. హైదరాబాద్ మూసాపేటలోని శ్రీరాములు థియేటర్లో ఈవెంట్ నిర్వహించనున్నారు. అయితే నవీన్ పోలిశెట్టి కోసం కింగ్ అక్కినేని నాగార్జున రంగంలోకి దిగుతున్నారు. సినిమా ట్రైలర్కి ఆయన వాయిస్ ఓవర్ ఇస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. దీనికి సంబంధించి ఓ ఫోటోని సోషల్ మీడియాలో పంచుకున్నారు.

# 1 కంటే అద్భుతంగా..

వర్ష బొల్లమ్మ ప్రధాన పాత్రలో నటించిన సిరీస్ 'కానిస్టేబుల్ కనకం'. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వం వహించారు. మేఘ లేఖ, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలు పోషించారు. కోవెలమూడి సత్య సాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మించారు. ఈ సిరీస్‌కి కొనసాగింపుగా 'కానిస్టేబుల్ కనకం 2 నేటి (గురువారం) నుంచి ఈటీవీ విన్‌లో రాబోతుంది. ఈ సందర్భంగా మేకర్స్ నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ,"కానిస్టేబుల్ కనకం' నాకు చాలా ప్రత్యేకం. ఇంత అద్భుతమైన ఎమోషన్ ఉన్న స్టోరీకి నన్ను ఎంపిక చేసినందుకు డైరెక్టర్ ప్రశాంత్‌కి థ్యాంక్యూ. సీజన్ 3 కూడా చేయాలని కోరుకుంటున్నాను. సాయిబాబా, హేమంత్ లాంటి ప్రొడ్యూసర్స్ ఇండిస్ట్రీలో ఉంటే చాలా అద్భుతంగా ఉంటుంది. వాళ్లు మరింత అద్భుతమైన కంటెంట్ చేయాలని కోరుకుంటు న్నాను. 'చిరంజీవి ట్రైలర్ లాంచ్ చేయడంతో కనకం ప్రయాణం మొదలైంది. సీజన్ 2 ఆయన సినిమా థియేటర్‌కి రావడంతో పాటు ముగుస్తుంది. క్రికెట్‌లో ఒక ఓవర్‌లో ఆరు బంతులు ఉంటాయి. 'అనగనగా, ఎయిర్, కానిస్టేబుల్ కనకం, లిటిల్ హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయ్.. ఇలా ఐదు బౌండరీలు అయ్యాయి. ఇప్పుడు కానిస్టేబుల్ కనకం సీజన్ 2 కూడా బౌండరీ కాబో తోంది. నిర్మాత సాయి బాబా చాలా ప్యాషన్ తో పని చేశారు.

